

బుధవారం చిలకలూరిపేటలో వాహనంపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తున్న లోకేష్, మాజీ మంత్రి ప్రత్తిపాటి

గుంటూరు వార్త

# పేటలో నారా లోకేష్‌కు ఘనస్వాగతం

**సాదరంగా సత్కరించిన ప్రత్తిపాటి, వంగలపూడి అనిత**
**దారిపొడవునా జననీరాజనం**
**రోడ్లన్నీ పసుపుమయం**

చిలకలూరిపేట, సెప్టెంబరు7,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌కు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు, మాజీమంత్రి ప్రతి_పాటి పుల్లారావు ఘన స్వాగతం పలికారు. బుధవారం నారాలోకేష్ కావలి



నియోజకవర్గం ముసునూరుకు వెళుతూ మార్గమధ్యంలో చిలకలూరిపేట పట్టణంలో నరసరావుపేట సెంటర్ వద్ద 15నిమిషాలు ఆగారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి, రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత లోకేష్‌కి స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం కార్యకర్తలు క్రేన్



సహాయంతో టియన్‌యస్‌యఫ్ అధ్యక్షుడు గట్టినేని సాయి ఆధ్వర్యంలో లోకేష్‌కు భారీ గజమాలను వేశారు. ముస్లిం మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో చౌకం, టోపీలతో లోకేష్‌బాబును సత్కరించారు. ఈ సందర్భంగా నరసరావుపేట సెంటర్‌అంతా పసుపు మయం అయింది. నియోజకవర్గ పరిధిలోని వందలాదిమంది పార్టీనాయకులు, కార్యకర్తలు టిడిపి జెండాలతో ఘనస్వాగతం పలికారు. రోడ్లన్ని కిక్కిరిసిపోయాయి. అడుగడుగునా మహిళలు, యువత, లోకేష్‌కు నీరాజనాలు పలికారు. పెద్దఎత్తున పూలవర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్రనాయకులు, జిల్లా నాయకులు, వివిధ హోదాలలో ఉన్న నాయకులు, టిడిపి మున్సిపల్ కౌన్సిలర్లు, అన్ని గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొని లోకేష్‌బాబుకు ఘనస్వాగతం పలికారు.

## సొంత గృహం లేని పేదలకు టిడ్కో గృహాలు కేటాయింపు



**జిఎంసి కమీషనర్ కీర్తి చేకూరి**

గుంటూరు నగరపాలక సంస్థ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : గుంటూరు నగరంలో సొంతిళ్ళులేని పేదలకు సువర్ణావకాశం ,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏకమొత్తం చెల్లించి టిడ్కో ఇళ్ళను పొందవచ్చని నగర కమీషనర్ కీర్తి చేకూరి బుధవారం తెలిపారు. అడవితక్కెళ్ళపాడు ,వెంగళాయపాలెంలో నిరి ్మంచిన జి+3 భనవ నిర్మాణాల్లోని డబుల్ బెడ్‌రూమ్ గృహాల్లో షుమారు 800మందివి సాంకేతిక కారణాల వలన రద్దుచేయబడి,ఖాళీగా ఉన్నాయని తెలిపారు.సదరు గృహ సముదాయాలకు ప్రభుత్వం 40అడుగుల రోడ్లు,త్రాగునీరు ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పార్కులు,పాఠశాలలు వైద్య సదుపాయాలతో గ్రేటెడ్ కమ్యూనిటీ తరహాలో సువిశాల వాతావరణంలో మౌలికవసతులతో సిద్దం చేస్తున్నామని పేర్కొన్నారు.కావున నగరంలోని ఇళ్ళులేని పేదల్లో గుంటూరు చిరునామాతో ఆధార్ కార్డు కల్గి,ఆసక్తికల్గినవారు ఏకకాలంతో 365అడుగుల చదరపు ప్లాట్‌కు రూ.3.40లక్షలు, 430అడుగుల ప్లాట్ రూ.4.15లక్షలను కమీషనర్ గుంటూరు నగరపాలక సంస్థ పేరున డిడిని మరియు లబ్దిదారుల తెల్లరేషన్ కార్డు,ఆధార్‌కార్డు ఫోటోస్టాట్ కాపీలను నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగంలో అందించవచ్చని తెలిపారు.

## పేదరిక నిర్మూలనే సీఎం ధ్యేయం: ఎమ్మెల్యే మద్దాళి

గుంటూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్తః రాష్ట్రంలో పేదరికం నిర్మూలనే సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి ధ్యేయమని గుంటూరు తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు అన్నారు. పశ్చిమ నియోజక వర్గం 23వ డివిజన్‌లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. స్థానిక కార్పొరేటర్ సాధు ఉమా మహేశ్వరి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమానికి ఎమ్మెల్యే మద్దాళి గిరిధరరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని సూచించారు. కార్యక్రమంలో సాధు రాజేష్, పఠాన్ అబ్దుల్లా, లూథర్‌బాబు, వరలక్ష్మి, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఎన్ఎస్ఎ ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా డాక్టర్ విజయ ఏకగ్రీవం

గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా గుంటూరు నగరానికి చెందిన సీనియర్ న్యూరాలజిస్టు,లలిత సూపర్ స్పెషాలిటి హాస్పటల్స్ నిర్వాహకురాలు డాక్టర పమిడిముక్కల విజయ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈనెల 3,4తేదీల్లో తిరుపతిలో ఏపిఎన్ఎస్ఎ 29వ రాష్ట్ర వార్షిక సమావేశం జరిగింది.సమావేశానంతరం ప్రతిష్టాత్మకంగా జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికల్లో సభ్యులు డాక్టర్ విజయను ప్రెసిడెంట్ ఎలెక్ట్‌గా ఎన్నుకున్నారు.1994వ సంవత్సరంలో స్థాపించబడిన ఈ సంఘంలో ప్రస్తుతం 600మందికి పైగా సభ్యులు క్రియాశీలకంగా ఉన్నారు.సంఘానికి డాక్టర్ పి.విజయ ప్రస్తుతం ఉపాధ్యక్షురాలిగా కొనసాగుతుండగా రానున్న 2023-24ఏడాడికి గాను అధ్యక్షురాలిగా వ్యవహరించుచున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ మెదడు,నరాల వ్యాధులపై ప్రజల్లో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు.అలాగే ఏపిఎన్ఎస్ఎ ఎగ్జిక్యూటివ్ బోర్డు మెంబర్స్,ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న న్యూరో క్లబ్ సభ్యులను సమన్వయం చేసుకొంటూ న్యూరో క్లబ్స్ లేని ప్రాంతాల్లో కొత్త న్యూరో క్లబ్స్ స్థాపనకు కృషిచేస్తానని స్పష్టంచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయకు నగరంలోని పలువురు వైద్యులు శుభాకాంక్షలు తెలిపారు.



## నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్ధీకరణ

గుంటూరు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ఉపాధ్యాయ పోస్టుల క్రమబద్దీకరణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ అన్నారు.డీఈవో కార్యాలయంలో బుధవారం గుంటూరు జిల్లాలోని మండల విద్యాశాఖాధికారులతో జరిగిన



రేషనలైజేషన్ ప్రక్రియ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వ ఉత_్తర్వుల మేరకు రేషనలైజేషన్ ప్రక్రియ నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 18మండలాల మండల విద్యాశాఖాధికారులు,కార్యాలయ సిబ్బంది మరియు ఉర్దూ డిఐ,ఎండి ఖాశీం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వినియోగంతో పర్యావరణానికి చేటు: డిఎంహెచ్‌ఓ



గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : ప్లాస్టిక వినియోగం వల్ల పర్యావరణంతోపాటు సమస్త మానవాళి చేటు కలుగుతుందని గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ సుమయఖాన్ పేర్కొన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గుంటూరు జిల్లా డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ సుమయాఖాన్ ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే ర్యాలీని ప్రారంభించారు. డాక్టర్ ఎ.శ్రావణ్ బాబు మాట్లాడుతూ ఏసిలు,ఫ్రిజ్‌లు,వెహటారు వాహనాల వినియోగం వీలైనంత మేర తగ్గించుట వలన పర్యావరణాన్ని కాపాడవచ్చని తెలిపారు. సుబ్బరాజు,జిల్లా వ్యాధి నిరోధక టీకా అధికారి డాక్టర్ లక్ష్మానాయక్ ఉన్నారు.

## ‘సాటిలేని మేటి నటి భానుమతి’

గుంటూరు కల్చరల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : సాటిలేని మేటి నట కళాసామ్రాజ్ఞి,బహుముఖ ప్రజ్ఞావతి బొమ్మరాజు భానుమతి అని పలు ప్రతిభా పాటవాలతో ఆమె తనకుతానే సాటి అని నిరూపించుకుందని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో భానుమతీ రామకృష్ణ జయంతి కార్యక్రమం గాయనీ గాయకులు నిర వ్వహించారు.ఈ కార్యక్రమంలో రచయిత్రి పింగళి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 13సంవత్సరాల వయస్సులోనే వరవిక్రయం చిత్రం ద్వారా భానుమతి సినీరంగ ప్రవేశం చేశారని ఆ



తర్వాత విప్రనారాయణ,తెనాలి రామకృష్ణ,సారంగధర,మల్లేశ్వరీ లాంటి అనేక సినిమాల్లో అనన్యసామాన్యంగా,అనితరసాధ్యమైన అభినయాన్ని ప్రదర్శించారన్నారు.గుంటూరు కల్చరల్ అకాడమీ కార్యదర్శి పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ తెలుగు వారందరూ గర్వించదగ్గ 5తరాల అపురూప కథానాయిక భానుమతి అన్నారు.1956లో పద్మశ్రీ,2000లో పద్మభూషణ్,తర్వాత రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు ఎన్టీఆర్ జాతీయ పురస్కారాల్లాంటివి అనేకం అందుకున్నార న్నారు.భానుమతి సినిమాల్లో ఆమె పాడినపాటలను గాయనీ గాయకులు లావణ్య, రాజశేఖర్, రాజ్యలక్ష్మి,అనురాధ తదితరులు శ్రావ్యంగా ఆలాపించారు.కార్యక్రమంలో ఎన్ .తిరుపతయ్య,రమణ తదితరులు చిత్రపటానికి నివాళులర్పించారు.

## ఎన్నారై వద్ద మృతురాలి బంధువుల ఆందోళన



మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : మంగళగిరి మండలం నీరుకొండకు చెందిన వివాహిత బుధవారం ఆత్మహత్య చేసుకొంది.దీంతో బంధువులు ఎన్నారై ఆస్పత్రికి తరలించారు. అనంతరం తమకు న్యాయం చేయాలంటూ మృతురాలి బంధువులు ఎన్నారై ఎదుట గౌతమబుద్ధ రోడ్డుపై బైఠాయించారు.దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కుటుంబ సభ్యులకు నచ్చజెప్పి ట్రాఫిక్‌ను క్రమబద్ధ కరించారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగానే మహిళ మృతి చెందిందని,మృతిపై అనుమానాలున్నట్లు పోలీసులకు కటుంబసభ్యులు తెలిపారు.

## 38వేలకు పైగా మిర్చిబస్తాల రాక

గుంటూరు, సెప్టెంబర్ 7,ప్రభాతవార్త : గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 38,592 బస్తాల మిర్చి బుధవారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 35,903 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 7,824 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 26,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.14,000నుంచి 21,000 వరకు, 273 నంబర్ రకం రూ.17,000 నుంచి రూ.22,500 వరకు, 341 నంబర్ రకం రూ.11,100 నుంచి 25,000 వరకు, తేజ రకం రూ.7,000నుంచి రూ.23, 500వరకు, బాడిగి రూ.12,000 నుంచి 27,000 వరకు, తాలురకం రూ.4,000 నుంచి రూ.12,000 వరకు ధరపలికింది.

### ఇంటి దస్తావేజులు పోయినవి

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం లింగాయపాలెం గ్రామానికి చెందిన పొన్నూరు మోహనరావు తండ్రి పెద్ద సుబ్బారావుకు లింగాయపాలెం గ్రామంలో సర్వే నంబర్ 114/2లో గల డోర్ నంబర్ 3-46-1లో ఉన్న 186 గజాల స్థలంలో నిర్మించిన 3 అంతస్తుల భవనానికి సంబంధించిన దస్తావేజు నంబర్ 819/1989గా రిజస్టరు కాబడిన ఒరిజనల్ దస్తావేజులు బ్యాంకు పనుల నిమిత్తం ద్విచక్రవాహనంపై తుళ్లూరు వెళ్లివస్తుండగా సెప్టెంబర్1వ తేదీన పోయినవి. దొరికిన వారు 9951352057 ఫోన్ నంబర్‌కు తెలపగలరు.


### శ్రీశైల దేవస్థానం - శ్రీశైలం

**ఉదయాస్తమాన సేవ - ప్రదోషకాలసేవ**

భక్తుల సౌకర్యార్థం దేవస్థానం ఉదయాస్తమాన, ప్రదోషకాల సేవలను నూతనంగా ప్రవేశపెట్టింది.

**ఉదయాస్తమాన సేవ**

ఆలయంలో ఒక రోజులో జరిగే సేవలన్నిందిలోనూ భక్తులు పాల్గొనే అవకాశాన్ని ఉదయాస్తమాన సేవ కల్పిస్తోంది.

ఈ ఆర్జిత సేవలో భక్తులు సుప్రభాత సేవ, గోపూజ, స్వామివారి మహామంగళహారతి, పంచామృతాభిషేకం, వృద్ధమల్లిఖార్జునస్వామివారి అభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, వేదాశీర్వచనం, రుద్రహోమం, ఉమామహేశ్వరస్వామివ్రతం లేదా వల్లీదేవసేనా సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం, చండీహోమం, సర్పదోషనివారణపూజ, స్వామి అమ్మవార్ల కల్యాణం, ఏకాంతసేవలలో పాల్గొనవచ్చు.
ఈ ఉదయాస్తమాన సేవారుసుము రూ. 1,01,116/-గా నిర్ణయించడం జరిగింది.

**ప్రదోషకాలసేవ**

- ప్రదోషకాలంలో (సాయంత్రం) జరిగే స్వామివారి మహామంగళహారతి, ప్రత్యేక పంచామృతాభిషేకం, అమ్మవారి కుంకుమార్చన, వేదాశీర్వచన సేవలలో పాల్గొనే అవకాశం కల్పించబడింది.
- ఈ ప్రదోషకాలసేవారుసుము రూ. 25,116/-గా నిర్ణయించబడింది.

**సేవాటికెట్టు పొందే విధానం :**

భక్తులు దేవస్థాన వెబ్‌సైట్: www.srisailadevasthanam.org ద్వారా సేవాటికెట్లు పొందవచ్చు.

- ఈ సేవలలో ఒక్కొక్క సేవలో దంపతులు లేదా ఒకరు మాత్రమే అనుమతించబడుతారు.
- ఈ సేవలలో ఒక్కొక్క ఆర్జిత సేవకు రోజుకు ఆరు(6) టికెట్లు మాత్రమే అందుబాటులో ఉంటాయి
- ఆన్‌లైన్ బుకింగ్ టికెట్లు మిగిలిన సందర్భాలలో కరెంట్ బుకింగ్ ద్వారా కూడా టికెట్లు ఇవ్వబడుతాయి.

మరిన్ని వివరాలకు దేవస్థాన సమాచార కేంద్రం
ఫోన్ నెం. 8333901351/53/54/55 లేదా 56 లను సంప్రదించండి.

పుణ్యకార్యాలకు వేయింతల ఫలితాన్నిచ్చే శ్రీశైలమహాక్షేత్రములో ఆయా సేవలను జరిపించుకొని తరించండి.

రెడ్డివారి చక్రపాణిరెడ్డి
ధర్మకర్తల మండలి అధ్యక్షులు

ఎస్.లవన్న, ఎం.ఏ.,బిఎడ్.,ఎల్.ఎల్.బి.
కార్యనిర్వహణాధికారి



ప్రభాత వార్త

### స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు

దుగ్గిరాల, నిజాంపట్నం, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

‘వార్త’ యూనిట్ కార్యాలయము
NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు
ఫోన్ : 98481 71767


# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

-రైస్‌మిల్లుల్లో పాలిష్ అనంతరం ఇతర రాష్ట్రాలకు తరలింపు
--గుట్టుచప్పుడు కాకుండా దందా



మంగళగిరి, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త : పేదల బియ్యాన్ని బొంచేసే వ్యాపారులు తమ అక్రమ వ్యాపారానికి సరికొత్త పంథా ఎంచుకున్నారు.లారీల్లో,ఆటోల్లో చౌకబియ్యం తరలిస్తుంటే అందరికీ అనుమానం వస్తుంది.అధికారులు దాడులు చేస్తే మొదటికే మోసం వస్తుంది.ఇన్ని బాధలు లేకుండా ఏం చేయాలి అని ఆలోచించారు.వెంటనే ఐడియా అని అరిచారు.నెంబరు ప్లేట్లు కూడా లేని టివిఎస్ మోపెడ్‌లను లైన్‌లో పెట్టారు.కొంతమంది వ్యక్తులను కూలీకి కుదుర్చుకొని మోపెడ్లపై నుంచి బియ్యం తరలించడం మొదలు పెట్టారు.ఈ దందా మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో నానాటికి హెచ్చు మీరుతోంది.ఇక రేషన్ మాఫియాతో కొందరు రైస్ మిల్లుల యజమానులు లింకు పెట్టుకొని లబ్దిదారుల నుంచి కొనుగోలు చేయిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు.అధికారులు పట్టుకోకుండా ప్రతినెలా వారికి అటు రైస్ మిల్లుల యజమానులు...ఇటురేషన్ మాఫియా ముఠా మామూళ్ళు ఇస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.దీంతోసంబంధిత శాఖల అధికారులు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.ఇక అప్పుడప్పుడు ఎవరైనా నెల మామూళ్ళు ఇవ్వకుంటే వారిపై నిఘా పెట్టి పోలీసులకు సమాచారం అందించి పట్టిస్తున్నారు.ఇటీవల ఉండవల్లిలో ఆటోలో తరలిస్తున్న 10క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుకొని ఆటోను సీజ్‌చేసి నలుగురు నిందితులను అదుపులోనికి తీసుకున్నారు.తాజాగా నూతక్కిలో అక్రమంగా రవాణా చేస్తున్న 8క్వింటాళ్ళ బియ్యాన్ని రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వం రేషన్ దుకాణాల నుంచి వాహనాల ద్వారా బియ్యం తరలించే కార్యక్రమాన్ని నెలలో 15వ తేది లోగా పూర్తి చేస్తున్నారు.ఈ సమయంలో కొందరు రైస్ మిల్లుల యజమానులు-రేష్ మాఫియా ముఠాతో కూలీలను నియమించి మరీ ఉదయం నుంచి సాయంత్రం దాకా..అనుమానం రాకుండా బియ్యాన్ని ప్లాస్టిక్ గోతాల్లో మూటలు కట్టి మోపెడ్లపై,ఆటోల్లో మిల్లులకు తరలిస్తున్నారు.ఇలా ఒక్కో వాహనం ద్వారా రోజుకు నాలుగైదు ట్రిప్పులుగా బియ్యాన్ని చేరవేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.మొత్తం మీద పలు మోపెడ్లు,ఆటలో అక్రమ రవాణలో పాలుపంచుకుంటున్నా ఈ తరహా తరలింపుపై ఎవరి దృష్టి పడకపోవడంతో వారి వ్యాపారం మూడుపువ్వులు..ఆరు కాయలుగా సాగుతోంది.ఈ బియ్యాన్ని మంగళగిరి,తాడేపల్లిలోని పలు రైస్ మిల్లులకు తరలించిన తర్వాత రీస్కైకింగ్ చేస్తూ ఇతర జిల్లాలకు తరలిస్తున్నారని సమాచారం.లబ్ది దారుల వద్ద నుంచి కిలో రూ.8ల నుంచి రూ.10ల వరకు కొనుగోలు చేస్తున్న రేషన్ మాఫియా ముఠా మిల్లర్లకు రూ.15ల నుంచి రూ.20ల చొప్పున విక్రయిస్తున్నారని తెలుస్తోంది.ఆపై రూ.కోట్లలో అక్రమార్జనను కూడ గట్టుకుంటునాన్నరని అంటున్నారు.ఇక కొందరు ఎండియు ఆపరేటర్ల సైతం లబ్ధిదారుల నుంచి కేజీ బియ్యం రూ.10ల కి కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు.పట్టపగలే రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నా రెవన్యూ,ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు కన్నెత్తి చూడడం లేదు.ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రం మమ అనిపిస్తున్నారు.అక్రమారు ్లల నుంచి పెద్ద ఎత్తున మామూళ్ళు అందుతుండడంతో మెతక ధోరణి అవలంభిస్తున్నారన్న ఆరోపణలను వెల్లువెత్తుతున్నా చలించడం లేదు.గతంలో 6ఏ కేసులు నమోదు చేసేవారు.ఇప్పుడు సాహసించలేకపోవడం గమనార్హం .దీంతో పాత వ్యాపారులతో పాటు కొత్తవారు కూడా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారానికి దిగినట్లు తెలుస్తోంది.ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు స్పందించి రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**--తహశీల్దార్ వివరణ**

రేషన్‌ను అక్రమంగా రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంగళగిరి తహసీల్దార్ జి.వి.రామ్‌ప్రసాద్ తెలిపారు.దీనిపై నిఘా పెట్టి పేదల బియ్యాన్ని పక్కదారి పట్టించే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగన్‌వాడీలు సామాజిక బాధ్యతతో కృషి చేయాలి

**బాపట్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త:** ఆరోగ్య కరమైన బాలల జననానికి అంగన్‌వాడీలు సామాజిక బాధ్యతతో కృషి చేయాలని ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు తెలిపారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో పోషకాహార మాసోత్సవాల్లో బాగంగా బుధవారం ఐసిడిఎస్ అధ్వర్యంలో పోషకాహార ర్యాలిని నిర్వహించి, గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమాలను నిర్వహించారు. తొలుత కార్యక్రమాన్ని ఇన్‌చార్జ్ కలెక్టర్


చిన్నారులకు అన్న ప్రాసన కార్యక్రమంలో పాల్గోన్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

కె.శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన పోషకాహార ర్యాలని డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిధిగా పాల్గోన్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణానికి మహిళ, శిశుసంక్షేమశాఖ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, చిత్తసుద్దితో పనిచేయాలన్నారు. ఆరోగ్య కరమైన బాలల జననం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని లబ్ధిదారులకు చెరువ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక పోషకాలు ఉండే అహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలకు అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రిస్కూల్ విధానాన్ని


కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కె.శ్రీనివాసులు

సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. సమాజానికి మేలు జరిగే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మాతృ, శిశు మరణాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు పౌష్టికాహార పంపిణితో పాటు వైద్య సేవలు సకాలంలో అందే విధంగా అంగన్ వాడీలు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున పథకాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా జీవించడానికి అధకారులు అవకాశం కల్పించాలని అయన తెలిపారు. బాలలు అరోగ్యంగా ఎదగడానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి బి.శైలజ తెలిపారు. సెప్టెంబర్ 1వ తేది నుంచి పౌష్టికాహార మహోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలన్నారు. అంగన్‌వాడీలు సామాజిక బాధ్యతతో ప్రణాళికా బద్దంగా పనిచేయాలన్నారు. మహిళలకు రెడ్‌క్రాస్‌సంస్థ వైద్యసేవలు అందిస్తున్న విషమాన్ని అమె గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, బి.జ్యోతి, జయప్రద, కళ్యాణి, సిడిపివోలు సుభద్ర, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, రెడ్‌క్రాస్ కార్యదర్శి నారాయణ భట్టు, మహిళలు పాల్గొన్నారు.

# 'స్వచ్ఛ చిలకలూరిపేట' కోసం త్వరలో నైట్ శానిటేషన్

## : మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

**చిలకలూరిపేట, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** పట్టణంలో స్వచ్ఛ చిలకలూరిపేట కోసం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని ఆదేశాల మేరకు నైట్ శానిటేషన్ కార్యక్రమాన్ని త్వరలో ఎర్పాటు చేయబోతున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ షేక్



సభలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ యస్‌కె రఫాని

రఫాని తెలిపారు. మున్సిపల్ కౌన్సిల్ హల్‌లో బుధవారం వివిధ వ్యాపార సంస్థల అసోసియే షన్ అధ్యక్షులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, హోమ్ కంపోస్ట్, ప్రతి షాపుముందు తులసీ, పూల మొక్కల కుండీలు ఎర్పాటు చేయటం, ఫంక్షన్ హల్స్‌నందు ప్లాస్టిక్ ఐటమ్స్ నిషేధం అమలుచేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ చక్కల గోవింద రావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కూనల వెంకట సుబ్రహ్మణ్యం, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, ఎ శ్రీనివాసరావు, పట్టణంలోని అన్ని వ్యాపర సంస్థల అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై అవగాహన

**క్రోసూరు సెప్టెంబర్ 7 ప్రభాత వార్త :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా ఉత్సాహంగా సాగుతుంది. గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజా ప్రతినిధులకు ప్రతి ఇంటి వద్ద ప్రజల నుండి అపూర్వ ఆదరణ లభిస్తుంది. క్రోసూరు మండలం అందుకూరు సచివాలయ పరిధిలోని బాలెమర్రు గ్రామంలో మంగళవారం రాత్రి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పర్యటించారు. గడప గడపకు వెళ్ళి


గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే ప్రత్యేకంగా అడిగి వాటి పరిష్కారానికి అక్కడికక్కడే సంబంధిత అధికారులకు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మూడేళ్ళలోనే 95 శాతం అమలు చేసామన్నారు. గ్రామ వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నామని చెప్పారు. మూడేళ్ళలో దేవుడి దయ, ప్రజల అండతో మంచి చేసామని ఇక ముందు కూడా ఇంకా మంచి చేస్తామని సిఎం జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.

**బాలెమర్రులో రూ. 4 కోట్లతో సంక్షేమ వెలుగులు**

క్రోసూరు మండలం అందుకూరు సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంట్లో వెలుగులు నింపుతున్నాయి. బాలెమర్రు గ్రామంలో మూడేళ్ళలో సుమారు రూ.4 కోట్ల మేర సంక్షేమ సహాయం అందిందని ఎమ్మెల్యే తెలిపారు. వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 282 మంది రైతులకు రూ.1.08 కోట్లు సహాయం అందిందని తెలిపారు. పెన్షన్ కానుక ద్వారా 217 మంది పేదల ఖాతాల్లో రూ.1.80 కోట్లు జమ అయ్యాయి. ఇవి కాక వైఎస్ఆర్ చేయూత ద్వారా రూ.33 లక్షలు, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన, ద్వారా 11 లక్షలు, అమ్మఒడి ద్వారా రూ.36 లక్షలు వైఎస్ఆర్ ఆసరా ద్వారా రూ.14 లక్షలు సంక్షేమ సహాయం అదించామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొని ఒకరి మృతి

**యడ్లపాడు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని జాతీయ రహదారి వంకాయలపాడు వద్ద అగిఉన్న అర్‌టీసి బస్సును ద్విచక్రవాహన దారుడు ఢీకొని మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసు కుంది. తిరుపతి నుండి అటోనగర్ వెళుతున్న అర్‌టీసి బస్సు వంకాయలపాడు సెంటరు వద్దకు వచ్చేసరికి ప్రయాణికుడు కాలకృత్యాలు తీర్చుకోవాలని అర్జ ంటుగా బస్సును అపండి అంటూ ముందుకు రావటంతో బస్సును అపటం జరిగిందని, ప్రయాణికుడు తిరిగి బస్సు ఎక్కి బయలు దేరుతుండగా వెనుక పెద్ద శబ్దం రావటంతో బస్సు అపి వెనుకకు వెళ్లిచూసేసరికి ద్విచక్రవానం ఢీకొని వ్యక్తి రోడ్డు మీద పడి ఉండటం జరిగిందని, ఇంతలో పెద్ద శబ్దం రావటంతో చుట్టు పక్కల


అర్‌టీసీ బస్సును ఢీకొని మృతి చెందిన వెంకట రమణ(55)

వాళ్లు వచ్చి పరిశీలించి వెంటనే అంబులెన్స్‌కు కాల్‌చేసి రప్పించటం జరిగిందని, అంబులెన్స్ సిబ్బంది పరిశీలించి మృతిచెందినట్లు ధృవీకరించారన్నారు. ద్విచక్రవాహన దారుడు చిలకలూరిపేట మండలం పెదగొట్టిపాడు గ్రామానికి చెందిన వెంకట రమణ(55)గా అతని జేబులో ఉన్న సమాచారం మేర గుర్తించి సంబంధిత బందువులకు సమాచారం ఇవ్వటం జరిగిందని స్ధానికులు తెలుపుతున్నారు. మృతుడు గుంటూరు సమీపంలోని చుట్టుగుంట ప్రాంతములో నివాసం ఉంటున్నాడని, ఇతనికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారని బంధువులు తెలుపుతున్నారు. సమాచారం అందుకున్న స్ధానిక పోలీసులు సంఘటనా స్ధలంకు చేరుకొని అర్‌టీసి బస్సును స్టేషన్‌కు తరలించి మృతుడి భౌతికకాయాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరిలించారు. కేసు నమోదుచేసుకొని దర్యాప్తునిర్వహించటం జరుగుతుందని ఎస్సై పి రాంబాబు పేర్కొన్నారు.

# జాతీయ అథ్లెటిక్స్‌కు ఎఎంజి విద్యార్ధిని లావణ్య ఎంపిక

**చిలకలూరిపేట, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** జాతీయ అథ్లెటిక్స్ పోటీలకు ఎయంజి విద్యార్ధిని వడితే లావణ్య ఎంపికఅయింది. ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయంలో ఆగస్టు 26నుంచి 28వ తేదీవరకు జరిగిన జూనియర్ రాష్ట్రస్ధాయి అథ్లెటిక్స్ పోటీలలో 16 సంవత్సరాలు బాలికల విభాగంలో ఎక్స్ అతెలిన్ ఈవెంట్‌లో వడితే లావణ్య బంగారుపతకాన్ని సాధించింది. పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న లావణ్య ఈనెల 9వ తేదినుంచి 11వ తేదీవరకు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షణ భారతదేశ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికవ్వటం జరిగింది. దీనిని పురస్కరించుకొని బుధవారం పాఠశాలలో ఎర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో లావణ్యను


లావణ్య

ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, సిఎఒ మాశిలామణి, హైస్కూల్, ప్రాధమిక పాఠశాల హెచ్‌యంలు మేరి, కృపాదానం, వ్యాయమ ఉపాధ్యాయుల, రాజు, రాజేష్, ఉపాధ్యయ బృందం అభినందించారు.

# చదువు నేర్పిన ఉపాధ్యాయులను ఎన్నటికీ మరువరాదు

**గుంటూరు విద్య, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యా వెలుగులను నింపే ఉపాధ్యాయులను ఆయా విద్యార్థులు ఎన్నటికీ మరువరాదని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. బుధవారం గుంటూరు జిల్లా ముట్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సన్మాన



కార్యక్రమానికి లక్ష్మణరావు ముఖ్యఅతిధిగా హజరై మాట్లాడారు. ఈ స్కూలుకు రావడానికి చాలా సంతోషంగా ఉంది. కారణం 2008లో ఆ పాఠశాలలో 334మంది విద్యార్థులు మాత్రమే ఉండడంతో ఆనాటి జిల్లా విద్యాశాఖ అధికారి మువ్వ రామలింగం పాఠశాలను మూసివేయాలని నిర్ణయించారు. నేను ఆ గ్రామ పెద్దలు మరియు ఉపాధ్యాయులు నిర్ణయాన్ని వ్యతిరేకించి పాఠశాల కొనసాగించాలని ఒత్తిడిచేశారు. ముఖ్యంగా నాతోపాటు గ్రామపెద్దలు ఉయ్యూరు సత్యనారాయణ ముఖ్యపాత్ర పోషించారు. ఫలితంగా పాఠశాల కొనసాగింది. అప ్పటినుండి ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన జాస్తి శ్రీనివాసరావు, వీరాసా ్వమి ఉపాధ్యాయుల సహకారంతో చేసిన కృషి ఫలితంగా ఈనాడు విద్యార్థుల సంఖ్య 450కి పెరిగింది. నాడు-నేడు కింద 13తరగతి గదులకు రెండు కోట్లు శాంక్షన్ అయింది. ఈరోజు ఆ పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రామాంజనేయులు చేసిన కృషి ఫలితంగా 35మంది విద్యార్థులకు ఐదేళ్ళలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్స్ లభించాయి. పదో తరగతి విద్యార్థిని లక్ష్మీ సౌజన్య జాతీయస్థాయిలో యంగ్ సైంటిస్ట్ అవార్డుకు ఎంపికైనట్లు గుర్తుచేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సీతారామాంజనేయులు దంపతులను ఘనంగా సత్కరించారు.

# పాఠశాల విద్యార్ధులకు పౌష్టికాహారంపై అవగాహన

**చిలకలూరిపేట, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని పండరీపురంలో ఉన్న మున్సిపల్ ప్రాధమిక పాఠశాలలో విద్యార్ధులకు


మున్సిపల్ పాఠశాలలో జరిగిన సభలో మాట్లాడుతున్న డాక్టర్ యం ఇందిర

పౌష్టికాహరంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రముఖ డైటీషయన్ డాక్టర్ మారెళ్ల ఇందిర పాల్గొని విద్యార్ధులకు అవసరమేన పోషక ఆహరాల గురించి, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. కూరగాయలు, పండ్లు తింటే విద్యార్ధులకు అవి రక్షణ వలయంగా నిలుస్తాయన్నారు. ఈ సమావేశంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు యన్ రాజ్యలక్ష్మీ, కార్యదర్శి నార్నె జయలక్ష్మీ్మ, క్లబ్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నాటుసారా తయారిపై ఉక్కుపాదం

**బాపట్ల, సెప్టెంబర్7, ప్రభాతవార్త:**

నాటుసారా అనే భూతాన్ని వెళ్ళతో సహా పెకిలించెందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని అడిషనల్ ఎస్పీ పి.మహేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అదేశాల మేరకు సెబ్ అధికారులతో కలిసి మండల పరిదిలోని సూర్యలంక రోడ్డులోని ఎయిర్‌పోర్స్ సమీపంలో ఉన్న అటవీ భూముల్లో పోలీసు అధికారులు, సెబ్ అధికారులు సేకరించిన నాటుసారాను బుధవారం ద్వసం చేశారు. ఈ సందర్భంగా అధిషనల్ ఎస్పీ పి.మహేష్ మాట్లాడుతూ సెబ్, పోలీసు అధికారలు ముమ్మరంగా



నాటుసారా తయారి దారులపై దాడులునిర్వహించారన్నారు. ఈ మేరకు 192 కేసులలో రూ.3లక్షల26వేల 416 విలువ కల్గిన 1,305 లీటర్ల నాటుసారాను ద్వసం చేయడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఇప్పటి వరకు 295 నాటుసారా కేసులనునమోదు చేసి 281మంది ముద్దాయిలను అరెస్టు చేసి 74వేల 795 లీటర్ల బెల ం ఊటను ద్వంసం చేయడం జరిగిందన్నారు. నాటుసారా తయారు చేసిన 13 మంది పిడి యాక్టు అమలు చేయడంజరిగిందన్నారు. జిల్లా ఎర్పడిన నాటినుంచి సెబ్, పోలీసు శాఖ సంయుక్తంగా నాటుసారా రహిత సమాజం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రజల అరోగ్యాలకుహాని కల్గించే ఈ నాటుసారాను కూకటివేళ్ళతో తొలగించే కార్యక్రమంలో ఇప్పటి వరకు జిల్లాలో 295 నాటుసారా సంబందిత కేసులను నమోదు చేశామన్నారు. జిల్లాలో దిండి, వెదుళ్ళపల్లి, స్టువార్టుపురం, అడవుల దీవి, రామ్‌నగర్ ప్రాంతాల్లో నాటుసారా తయారి ఎక్కువగాజరుగుతుందన్నారు. నాటు సారా తయారిలో నిమగ్నమైన కుటుంబాలకు ప్రత్యామ్నాయం కల్పించాలని ప్రభుత్వం బావిస్తుందన్నారు. నాటుసారా రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా ఎన్‌పోర్స్ మెంట్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తామన్నారు. జిల్లాలో నాటుసారా అక్రమ మద ్యం, గంజాయి., గుటా ్క, పెకాట వంటి చట్టవ్యతిరేక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. ఎవరైనా నాటుసారా, అక్రమమద్యం రవాణాకు, విక్రయాలకుపాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఫో ర్స్ మెంట అధికారి సెబ్ఎఈవో జి.నరసింహారావు, బాపట్ల ఎడ్జిపివో పివో ఎ శ్రీనివాసరావు, డిఎస్బి ఇన్స్‌పెక్టర్ ఎ.శ్రీనివాసరావు, బాపట్ల పట్టణ సిఐ కృష్ణయ్య, రూరల్‌సిఐ శ్రీనివాసరెడ్డి, సెబ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ స్పెషాలిటీ వైద్యంగా ఫిజియోథెరపీ

## --నేడు ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

**గుంటూరు మెడికల్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** వివిధ రకాల వ్యాధులకు అందించే చికిత్సల్లో కీలకభూమిక పోషిస్తూ ఫిజియోథెరఫీ మల్టి స్పెషాలిటీ వైద్యంగా రూపుదిద్దుకుంటుందని శ్రీబాలాజీ హోలిస్టిక్ క్యూర్ సెంటర్ నిర్వాహకులు, సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ బి.నాగసతీష్ పేర్కొన్నారు. గురువారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిజియోథెరఫీ వైద్యంపై ప్రజలో అవగాహన కల్పించారు. వ్యాయామమే వైద్యమని సాంకేతికంగా నిరూపమానమైన నేపధ్యంలో ఫిజియోథెరపీ ఇతర వైద్య విభాగాలకు



దీటుగా ఆధునికతను సంతరించుకుందన్నారు. చిన్నపిల్లల్లో సంభవించే శారీరక ఎదుగుదల లోపాలతో పాటు, ట్రామా, క్యాన్సర్ చికిత్సలో భాగమైన నొప్పి నివారణ వరకు ఫిజియోథెరఫీ ఓ భాగమైందన్నారు. అలాగే నొప్పి నివారణా మందులు, యాంటీ ఇన్‌ప్లమేటరీ మందుల వల్ల కలిగే దుష్ప్రభావాల తీవ్రతను తగ్గించడంలో ఫిజియోథెరఫీ పాత్ర ప్రముఖమైందన్నారు. అలాగే నేడు నొప్పికి గల మూలాలను గుర్తించడంలో శరీర కదలికలను ఏ భాగంలో ఎలా నియంత్రిస్తుందో క్షుణ్ణంగా పరిశీలించేందుకు ఫిజియోథెరపి ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పిడియాట్రిక్స్, ఆర్థోపెడిక్ ్స, కార్డియాలజీ, యురాలజీ, గైనకాలజీ, న్యూ రాలజీ వంటి అనేక వైద్య విభాగాలకు సంబందించిన సమస్యల పరిష్కారంలో ఫిజియోథెరఫీ వైద్యం ప్రామాణికంగా మారిందన్నారు.

# వైకాపా సేనియర్ నేత ప్రసాదరావుకు ఘననివాళి

**నాదెండ్ల, సెప్టెంబరు7, ప్రభాతవార్త:**

మండల కేం ద్రమైన నాదెండ్ల గ్రామానికి చెందిన వైయస్ఆర్‌సిపి సీనియర్‌నాయకులు కత్తి ప్రసాదరావు మృతి చెందారు. కాగా బుధవారం ఆయన భౌతికకాయాన్ని చిలకలూరిపేట మాజీ శాసనసభ్యుడు, యన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కోఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుమారుడు కత్తి చెంచును పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. రాజశేఖర్‌తో పాటు పార్టీ నాయకులు నల్లమోతు బాబు, నల్లమోతు ఆంజనేయులు, నల్లమోతు నారాయణస్వామి, సురేంద్ర, దేవభక్తుని రవీంద్ర, పుల్లగూర రమేష్, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేడు 'జనసేన' నియోజకవర్గ సమావేశం

**చిలకలూరిపేట, సెప్టెంబరు7, ప్రభాతవార్త:** చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన విస్తృత స్ధాయి సమావేశం ఈ నెల 8వతేది సాయంత్రం 5 గంటలకు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో


సమావేశంలో మాట్లాడుతున్న జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్

జరుగుతుందని జనసేన జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీనాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా సమావేశంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు పఠాన్ ఖాధర్‌బాష, అచ్చుకోల బ్రహ్మాస్వాములు, మునీర్ హసన్, పసుపులేటి సాయి, సాంబయ్య, ప్రభాకర్‌లు పాల్గొని ప్రసంగించారు.

# ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

**పెదనందిపాడు, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** ప్రాజెక్టు ఐసిడిఎస్ పరిధిలోని పెదనందిపాడు మండలంలో పోషక మాసోత్సవాలు కార్యక్రమాల్లో భాగంగా బుధవారం పెదనందిపాడు జెడ్పిహెచ్ హైస్కూల్లో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.మనోరంజని పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ చెన్నయ్య మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు చిన్న పిల్లలకు ఆకుకూరలు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు తినాలని, పౌష్టికాహారం సమతుల్యాహారము, చేతులు శుభ్రత, ఆరోగ్యభద్రత గురించి తెలిపారు. సిడిపిఓ సుజాతదేవి మాట్లాడుతూ మంచి పోషకాహారం తీసుకోవడం వలన ఆరోగ్యవంతులుగా ఉంటారని తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని తెలిపారు. జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ బి.మనోరంజని మాట్లాడుతూ జామకాయలు, మునగాకు, బొప్పాయి తినడం వలన మన బాడిలో విటమిన్స్ పెరుగుతాయి. తక్కువ ఖర్చుతో మన పరిధిలో దొరికే వస్తువులు ఇవి తిన్నందువలన మనం ఆరోగ్యవంతులుగా ఉంటామని ప్రతిరోజు తప్పనిసరిగా ప్రతిఒక్కరూ తినాలని అందరిచేత ప్రతిజ్ఞ చేయించారు.

# 'దివ్యాంగులకు 4 శాతం రిజర్వేషన్ హర్షణీయం'

**గుంటూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్తః**

ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో మంత్రి వర్గం దివ్యాంగులకు ఉద్యోగాల్లో, పదోన్నతుల్లో 4 శాతం రిజర్వేషన్ కల్పించే విధంగా నిర్ణయంతీసుకోవడం అభినందనీయమని ఏపీ విద్యుత్తు దివ్యాంగుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కేసర అక్కిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఏ ముఖ్య మంత్రి చేయలేని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డి పెద్ద మనస్సుతో సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. ఈ నిర్ణయం వల్ల ఎంతో మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎంతో పాటుగా క్యాబినెట్ మంత్రులకు దివ్యాంగుల అసోసియేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో తమ అసోసియేషన్ ప్రతినిధులతో సీఎం జగన్‌ను కలసి ఆయనతో సంతోషాన్ని పంచుకొంటామని అక్కిరెడ్డి వివరించారు.



# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పేదవిద్యార్ధికి ఆర్ధికసాయం

**చిలకలూరిపేట టౌన్, సెప్టెంబరు7, ప్రభాతవార్త:**

చిలకలూరిపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ ఇంటర్ చదువుతున్న పేద విద్యార్ధికి రూ 5వేలు ఆర్ధిక సహయాన్ని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కొల్లా అమర్ బుధవారం అందచేశారు. ఈ



కార్యక్రమంలో కార్యదర్శి చిలకల వెంకట్, కోశాధికారి కొత్తమాసు జగన్‌మోహన్‌రావు, క్లబ్ సభ్యులు తోట లక్ష్మణ, పి సురేష్‌కుమార్, పోలిశెట్టి నాగేశ్వరరావు, నక్కా కోటేశ్వరమ్మ, వై దేవేంద్ర రాజేష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

